తొర్రూరు పెద్ద చెరువులో బతుకమ్మ వదులుతున్న మంత్రి దయాకర్‌రావు

బతుకమ్మ సంబురాల్లో పాల్గొన్న మంత్రి

తొర్రూరు, అక్టోబర్ 22 : తొర్రూరు పెద్ద చెరువు వద్ద సద్దుల బతుకమ్మ సంబురాల్లో పాలకుర్తి నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి, మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు పాల్గొని సందడి చేశారు. వేలాదిగా తరలివచ్చిన మహిళలతో కలిసి కోలామాడారు. బతుకమ్మ ఎత్తుకుని మహిళలకు శుభాకాంక్షలు తెలిపారు. దయాకర్‌రావు వెంట మున్సిపల్ చైర్మన్ మంగళపల్లి రామచంద్రయ్య, మండల అభివృద్ధి కమిటీ చైర్మన్ డాక్టర్ పొనుగోటి సోమేశ్వర్‌రావు, వైస్ చైర్మన్ జినుగ సురేందర్‌రెడ్డి, మండల అధ్యక్షుడు పసుమర్తి సీతారాములు, పలువురు కౌన్సిలర్లు, నాయకులు ఉన్నారు. పెద్దచెరువు వద్ద మున్సిపల్ కమిషనర్ సరస్వతితోపాటు పాలక మండలి సభ్యులు అన్ని ఏర్పాట్లు చేశారు. లయన్స్ క్లబ్ ఆఫ్ తొర్రూరు సేవా తరుణి ఆధ్వర్యంలో జోన్ చైర్మన్ డాక్టర్ ఎస్ నాగవాణి, అధ్యక్షురాలు వజినపల్లి శైలజ, కోశాధికారి సామ రజని, సభ్యులతో కలిసి ఉత్తమ బతుకమ్మలకు బహుమతులను అందజేశారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా డీఎస్పీ వెంకటేశ్వరబాబు, సీఐ వై సత్యనారాయణ, ఎస్సై జగదీశ్ బందోబస్తు ఏర్పాటు చేశారు.

ప్రతి ఇంటికీ సంక్షేమ ఫలాలు

- పేదల కోసం మ్యానిఫెస్టోలో అనేక పథకాలు
- కాంగ్రెస్, బీజేపీ నాయకుల మాటలు నమ్మొద్దు
- ఎమ్మెల్యే ధరంసోత్ రెడ్యానాయక్
- పలువురు కార్యకర్తలను మర్యాదపూర్వకంగా కలిసిన ఎమ్మెల్యే

తోడేళ్లగూడెంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే రెడ్యానాయక్

డోర్నకల్, అక్టోబర్ 22 : ప్రతి ఇంటికీ సీఎం కేసీఆర్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ ఫలాలు అందుతున్నాయని డోర్నకల్ ఎమ్మెల్యే ధరంసోత్ రెడ్యానాయక్ అన్నారు. ఆదివారం ఆయన మండలంలోని తోడేళ్లగూడెం, ముల్కలపల్లి, పెరుమాండ్లసంకీస, రావిగూడెం గ్రామాల్లో బీఆర్ఎస్ కార్యకర్తల ఇళ్లకు వెళ్లి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు ఎమ్మెల్యేను ఘనంగా సన్మానించారు. ముల్కలపల్లి దుర్గాదేవి మండపం వద్ద అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్ సహకారంతో నియోజకవర్గాన్ని అన్నిరంగాల్లో అభివృద్ధి చేసినట్లు తెలిపారు. జాతీయ పార్టీలైన కాంగ్రెస్, బీజేపీ తెలంగాణను దశాబ్దాలపాటు పాలించాయని, పేదల అభివృద్ధిని మాత్రం ఆ పార్టీలు పట్టించుకోలేదన్నారు. పదేళ్ల కాలంలో పేదల కోసం సీఎం కేసీఆర్ ఎన్నో పథకాలను అమలు చేశారని, ప్రస్తుత ఎన్నికల మ్యానిఫెస్టోలో మరెన్నో పథకాలను చేర్చినట్లు తెలిపారు. రైతుబీమా మాదిరిగా రాష్ట్రంలోని పేద ప్రజలందరికీ కేసీఆర్‌బీమా అమలు చేయనున్నట్లు తెలిపారు.రూ.400లకే గ్యాస్ సిలిండర్, ప్రతి కుటుంబానికి సన్నబియ్యం పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. వచ్చే ఎన్నికల్లో ప్రజలు మద్దతు ఇవ్వాలని కోరారు. బీఆర్ఎస్ శ్రేణులు కలిసికట్టుగా పనిచేసి తనను భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. బీఆర్ఎస్ అధికారంలోకి రావడం ఖాయమని, ముచ్చటగా మూడోసారి ముఖ్యమంత్రిగా కేసీఆర్ అవుతారని అన్నారు. అనంతరం తోడేళ్లగూడెంలో బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు నున్న రమణ, మున్సిపల్‌చైర్మన్ వాంకుడోత్ వీరన్న, ఎంపీపీ ధరంసోత్ బాలూనాయక్, జడ్పీటీసీ పొడిశెట్టి కమలారామనాథం, మహబూబాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ కత్తెరశాల విద్యాసాగర్, మున్సిపల్ వైస్ చైర్మన్ కేశబోయిన కోటిలింగం, వైస్ ఎంపీపీ తుమ్మ వెంకటరెడ్డి, సర్పంచ్‌లు పగడాల అంజయ్య, జవ్వాజీ రాంప్రసాద్, మంద వరలక్ష్మి, పీఏసీఎస్ చైర్మన్ భిక్షం రెడ్డి, పీఏసీఎస్ వైస్‌చైర్మన్ మన్మథరావు, మాజీ జడ్పీటీసీ గొర్ల సత్తిరెడ్డి, నాయకులు మధుసూదన్, డీఎస్ కృష్ణ, వీరభద్రం, రేపాకుల కృష్ణ, రామ్మూర్తి, తాళ్లూరి సతీశ్, శ్రీను పాల్గొన్నారు.

వైభవంగా శరన్నవరాత్రి ఉత్సవాలు

వరంగల్, అక్టోబర్ 22 : నగరంలోని ప్రసిద్ధ భద్రకాళీ దేవాలయంలో దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. ఎనమిదో రోజు ఆదివారం భద్రకాళీ అమ్మవారు మహిషామర్ధిని అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. తెల్లవారుజామున అర్చకులు నిత్యహ్ని కం నిర్వహించి, అమ్మవారిని మహిషాసుర మర్ధినిగా అలంకరించారు. భద్రకాళీ జన్మోత్సవం పురస్కరించుకొని ఉదయం, సాయంత్రం విశేష పూజలు నిర్వహించారు. అమ్మవారిని దర్శించుకునేందుకు భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా ఈవో శేషుభారతి ఆలయంలో ఏర్పాట్లను పర్యవేక్షించారు.

నేడు తెప్పోత్సవం

దేవీ శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా సోమవారం విజయదశమి పురస్కరించుకొని భద్రకాళీ తటాకం (చెరువు)లో తెప్పోత్సవం నిర్వహించనున్నారు. సాయంత్రం 7 గంటలకు ప్రత్యేకంగా తయారుచేసిన హంస వాహనంపై చెరువులో భద్రకాళీ అమ్మవారి ఊరేగింపు నిర్వహించనున్నారు. కాగా, నగరంలోని ఎంజీఎం సెంటర్ ఉన్న రాజరాజేశ్వరి దేవీ ఆలయంలో దుర్గా అలంకరణలో అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు.



వరంగల్ : మహిషామర్ధిని అలంకరణలో దర్శనమిస్తున్న భద్రకాళీ అమ్మవారు

కారు జోరుకు ప్రతిపక్ష పార్టీలు బేజారు

మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు

రాయపర్తి, అక్టోబర్ 22 : పాలకుర్తి నియోజకవర్గంలో కారు పార్టీ జోరును చూస్తున్న ప్రతిపక్ష పార్టీలన్నీ బేజారవుతున్నాయని మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో అన్ని గ్రామాల ముఖ్యకార్యకర్తలు, నాయకులతో మంత్రి ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి ఎర్రబెల్లి సమక్షంలో మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీకి చెందిన కాంగ్రెస్ సీనియర్ కార్యకర్తలు అయిత రాజు, జంపయ్య, రాకేశ్, రాము, ప్రశాంత్, రాఘవ్, మహేశ్, రాజు, సందీప్, చంద్‌తో పాటు కేశవాపురం పంచాయతీ పరిధి జగ్యాతండాకు చెందిన భూక్యా వెంకన్ననాయక్, దస్రూనాయక్, సంక్రూనాయక్, సీతారాం, హరిలాల్, రవి, దశ్రూల సారథ్యంలో సుమారు 50 మంది కాంగ్రెస్, బీజేపీ కార్యకర్తలు బీఆర్ఎస్‌లో చేరారు. వారికి మంత్రి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పాలకుర్తి నియోజకవర్గ సమగ్రాభివృద్ధి కోసం రూ.కోట్లు ఖర్చు పెడుతున్నట్లు చెప్పారు. గతంలో రాష్ట్రాన్ని పాలించిన కాంగ్రెస్, బీజేపీలు పాలకుర్తి నియోజకవర్గానికి ఏం చేశాయని ఆయన మండిపడ్డారు. పార్టీలో చేరుతున్న వారిని కంటికి రెప్పలా కాపాడుకుంటానన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ జినుగు అనిమిరెడ్డి, జడ్పీటీసీ రంగు కుమార్, మండల అభివృద్ధి కమిటీ చైర్మన్ బిల్లా సుధీర్‌రెడ్డి, నాయకులు పూస మధు, చిలుమల్ల యాకయ్య, సూదుల దేవేందర్‌రావు, ఎలమంచ శ్రీనివాస్‌రెడ్డి, మొలుగూరి పున్నమయ్య పాల్గొన్నారు.



బీఆర్ఎస్‌లో చేరిన కేశవాపురం కార్యకర్తలను ఆహ్వానిస్తున్న మంత్రి

చెరువులో పడి ఒకరి మృతి

నెల్లికుదురు, అక్టోబర్ 22 : చెరువులో పడి ఒకరు మృతిచెందిన ఘటన మండలంలో ఆదివారం జరిగింది. ఎస్సై కె క్రాంతి కిరణ్ కథనం ప్రకారం.. మండలంలోని ఎర్రబెల్లిగూడెం గ్రామానికి చెందిన జీ చేరాలు(50) వృత్తిరీత్యా గొర్రెలకాపరి. దసరా పండుగ రావడంతో ఆదివారం గొర్రెలను చెరువులో కడుగుతున్నాడు. ఈ క్రమంలో కాలుజారి ప్రమాదవశాత్తు చెరువు కందకంలో పడి మృతి చెందాడు. చేరాలుకు భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. భార్య నర్సమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి మృతదేహాన్ని ఏరియా వైద్యశాలకు తరలించినట్లు ఎస్సై తెలిపారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

సెప్టిక్ ట్యాంక్ క్లినర్

SepTeK

★ సెప్టిక్ ట్యాంక్ క్లినర్ నూతన సాంకేతిక పరిజ్ఞానంతో గల్ఫర్ మిషన్ ద్వారా సెప్టిక్ ట్యాంక్ క్లీన్ చేయబడును. డి.ఎస్. రావు. Cont: 9849145043, 9866584455.
NTW-315036

WANTED

jobs Apply Now!

★ రామకృష్ణ గ్రూప్ (TS & AP No. 1) Hyd., VJA. శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల సేవకు ఇంటి/వంట పని, బేబీకేర్ కొరకు వర్కర్లు (M/F) కావలెను. భో+వ+జీతం: 15-21 వేలు. ఏజెంట్లకు కమీషన్: 5,000/-. Ph: 9281452833, 6281208600.
NT-320535

HMDA అప్రూవ్డ్ ప్లాటు

★ దసరా స్పెషల్ ఆఫర్! 5 గ్రా గోల్డ్ ఫ్రీ HMDA పరిధిలో ఇప్పుడే ఇల్లు కట్టుకొని ఉండటానికి తక్కువ ధరలోనే రెరా అప్రూవ్డ్ ఓపెన్ ప్లాట్స్ బ్యాంక్ లోన్, స్పాట్ రిజి: 8639545438.
NT-320354

SHOP FOR RENT

★ Shop for Rent at R.N.T. Road, Chowrastha, Warangal, Telangana. Shop at Gold Merchant Area. Cell: 8247484904.
NT-320420

అతి తక్కువ ఖర్చు అత్యధిక ప్రచారం

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే

4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే

ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే

ప్రకటనల విభాగం : 9182777552

HANAMKONDA	WARANAGAL
9182777563	9182777556
9182777618	9182777557
9182777213	9182777558

JAYASHANKAR BHUPALPALLY - 9182777559
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777554
JANGAON - 9182777565